78)ముఖారి

ప॥ పాప మెఱుగను పుణ్యఫల మెఱగను। యేపనులు నీకు నెల విన్నియును గావా॥

చ॥ మునుప నీవిషయముల ముద్ర మానుసులగా-। నునిచితివి నామీద నొకటొకటినే।
అనిశంబు నవి చెప్పినట్ల జేయకయున్న। ఘనుడ నీయాజ్ఞ నే గడచుటకేకాదా॥

చ॥ కలిమిగలయింద్రియపుగాపులుండినవూరు। యెలమి నా కొసగితివి యేలు మనుచు।
అలసి వీరల నేను నాదరించక కినిసి। తొలగద్రోచిన నదియు ద్రోహమే కాదా॥

చ॥ కుటిలముల బెడబాసి కోరినచనవులెల్ల। ఘటన జెల్లించితివి ఘనుడ నేను।
అటుగనక శ్రీవేంకటాద్రీశ నీదాసి-। నెటుచేసినా నీకు నితవేకాదా॥